GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 13-6-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# లక్డారం దళితుల భూముల్లో ఎస్టీపీ ప్రాజెక్ట్




- గ్రామస్తుల తీవ్ర వ్యతిరేకత, జేసీబీలను అడ్డుకున్న లక్డారం గ్రామస్తులు
- సమాచారం లేకుండానే పనులు ప్రారంభించారని ఆరోపణ
- తమ భూములు తమకే కావాలంటూ దళితుల ఆందోళన
- దళితుల భూముల్లో ఎస్టీపీకి వ్యతిరేకంగా ఆందోళన
- 60 ఏళ్లుగా సాగులో ఉన్న భూములపై ప్రాజెక్ట్ పెట్టడం సరికాదు
- అక్రమ తవ్వకాలతోనే ఇబ్బందులు.. ఇప్పుడు ఎస్టీపీపై నిరసన
- ప్రాజెక్ట్ విరమించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక




2లో

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 12:** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం గ్రామంలో ప్రతిపాదిత సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాజెక్ట్‌పై తీవ్ర వివాదం నెలకొంది. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా దళితుల భూముల్లో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ప్రాజెక్ట్ పనుల కోసం వచ్చిన జేసీబీలను గ్రామస్తులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. లక్డారం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు 60 ఏళ్లకు పైగా ఆయా భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని పేర్కొంటున్నాయి. ఇప్పుడు ఎస్టీపీ ప్లాంట్ పేరుతో తమ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అమీన్పూర్ ప్రాంతంలో గత రెండు నెలల క్రితం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేయగా అక్కడి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో అమాయక గ్రామీణ ప్రాంతాల్లో నివసించే లక్డారం దళితుల భూముల పై ప్రభుత్వ పెద్దల కన్ను పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమీన్పూర్ ప్రజలు వ్యతిరేకించిన ఎస్టీపీ ప్రాజెక్ట్ ను తమ గ్రామ భూములపై నిర్మించాలనుకోవడం అన్యాయమని లక్డారం గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామ



## కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయడం వలన అభివృద్ధిలో ఆటంకం

**బోయినపల్లి డివిజన్ లోని సమస్యలపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, బోయిన్పల్లి వార్డ్ ఆఫీసులో డి.సి దాకు నాయక్, మాజీ కార్పొరేటర్ ముద్దాం

7లో



## యాదాద్రి ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**700 భూనిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలి**

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 12: యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రైవేటీకరించే యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు డిమాండ్ చేశారు.

2లో

# లక్కారం దళితుల భూముల్లో ఎస్టీపీ ప్రాజెక్ట్

ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, గ్రామసభ నిర్వహించకుండా పనులు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు ఆరోపించారు. ఏ ప్రభుత్వ ప్రాజెక్ట్ వచ్చినా ముందుగా దళితుల భూములనే లక్ష్యంగా చేసుకోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను కాపాడుకోవడానికి చివరి వరకు పోరాడుతామని హెచ్చరించారు.



**ఇప్పటికే అనేక సమస్యలతో సతమతం:**

లక్కారం గ్రామ ప్రజలు ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న కంకర క్రషర్లు, కృత్రిమ ఇసుక, మట్టి అక్రమ రవాణాతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. లక్కారం నుంచి బ్యాతోలు, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, ఆరుట్ల, చిద్రుప్ప, గుండ్ల మాచునూర్ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ వ్యాపారాల, రవాణా కారణంగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆరోపించారు.వేల సంఖ్యలో టిప్పర్ల రాకపోకలు సాగించడం వల్ల దుమ్ము, ధూళి, కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అక్రమ ఇసుక వ్యాపారాలపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని తదితర ప్రాంతాలలోని గ్రామస్తులు ఆరోపించారు.

**ఎస్టీపీ ప్లాంట్‌ను విరమించుకోవాలి:**

ఇప్పటికే పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తమ లక్కారం గ్రామంపై మరో భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని గ్రామస్తులు విమర్శించారు. మురుగునీటిని శుద్ధి చేసే ఎస్టీపీ ప్లాంట్‌ను గ్రామ సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి ఎస్టీపీ ప్రాజెక్ట్‌ను వెంటనే విరమించుకోవాలని, లేదంటే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. అవసరమైతే పెద్ద ఎత్తున నిరసనలు, ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.

## యాదాద్రి ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సుమారు రూ.30 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేదని తెలిపారు.ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇంకా సుమారు 700 మంది భూనిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు రావాల్సి ఉందన్నారు. ప్రైవేటీకరణ వల్ల స్థానిక యువత ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, మిగిలిన భూనిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని భాస్కర్‌రావు పేర్కొన్నారు.



# ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి!

**కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర**

**30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్**

**బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు**

**కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి**

**పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీపాలితా ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

**'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం.. దొంగదారి చర్య!**

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు



వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా.. వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

**నిన్న ఓట్లు.. నేడు ఏకంగా సీట్లే దొంగిలిస్తున్నారు!**

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్ గారికి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు.. ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు.

**సీబీఐ, ఈడీలతో బెదిరింపు రాజకీయాలు**

బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ , ఈడీ , ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరపున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, భారతదేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి..**

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు నిర్వహించే 'ఓట్ మ్యాపింగ్' ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. "ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్‌లలో ఉండే మన వాళ్ళు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలి. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడ లాగా కాపాడుకోవాలి" అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాబోయే ప్రధానమంత్రి, మన నాయకుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలంతా సైనికుల్లా అండగా నిలబడాలని, ఈ అక్రమ ఎస్ఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీల ఆర్థిక పురోగతితోనే బంగారు తెలంగాణ సాధ్యం

## స్థానిక సంస్థల బలోపేతానికి ద్వితీయ ఫైనాన్స్ కమిషన్ సరైన సూచనలు చేయాలి

### సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) సభ్యులు మహ్మద్ ఆసిఫ్ అలీకి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసిఫ్ అలీ భవిష్యత్తులో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన రెండవ ఆర్థిక సంఘంపై క్షేత్రస్థాయిలో ఉన్న స్థానిక సంస్థలకు, ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు ఎన్నో ఆశలు.. అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించాలన్నా, స్థానిక సంస్థలు బలోపేతం కావాలన్నా ఆర్థిక వనరులు అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ద్వితీయ ఫైనాన్స్ కమిషన్.. స్థానిక సంస్థల ఆర్థిక స్వయం సమృద్ధికి, నిధుల సరైన కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వానికి అత్యంత పటిష్టమైన, సరైన సూచనలు చేయాలని ఆసిఫ్ అలీని, లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కోరారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు సకాలంలో నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి చేరేలా చూడాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్యాకేజీలు అందించేలా సిఫార్సు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీల బలోపేతంతోనే రాష్ట్ర ప్రగతి ముడిపడి ఉందని, ఆర్థిక సంఘం సభ్యుడిగా ఆసిఫ్ అలీ స్థానిక సంస్థల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు కడ్తాల్ మండల బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, గురిగల్ల రామచంద్రయ్య, కందికంటి సుధాకర్ గౌడ్, మూడ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మిక నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి- అధ్యక్షులు గౌసుద్దీన్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మౌలాలి డివిజన్ శ్రామిక నగర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని శ్రామిక నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ గౌసుద్దీన్ అన్నారు. శ్రామిక నగర్ కాలనీలో జాన్ రోజర్ స్కూల్ వద్ద భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న కాలనీ కి చెందిన ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో పాటు స్కూల్ ముందు రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభం పక్కకు జరపడం వంటి సమస్యలను గుర్తించారు ఈ సందర్భంగా మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి గతంలో తీసుకెళ్లామని ఆయన ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ సీనియర్ నేత భాగ్యనందరావు, మహమ్మద్ సాదిక్ లు సంఘటన స్థలానికి వచ్చి కమిటీ సభ్యులతో సమస్యలను గుర్తించారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లి త్వరలో వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రామిక నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి హమీద్, మహిళ నేత చల్ల లీలావతి, కోశాధికారి కొంతం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, సభ్యులు ఆశీర్వాదం మొహమ్మద్ కరీం లు పాల్గొన్నారు.

## వైద్య సేవలపై వైద్య కళాశాల విద్యార్థులకు అవగాహన

**మంచిర్యాల జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య కళాశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ, దాని అనుబంధ సంస్థలు అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న వైద్యుల సేవల గురించి విద్యార్థులకు వివరించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు విధానం, ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యశాఖ పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.డి. రషీద్ ఆరోగ్య శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల సిబ్బంది శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సుమన్ రెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



**చౌటుప్పల్, జూన్ 12, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్, చింతల భూపాల్ రెడ్డి తమ్ముడు చింతల సుమన్ రెడ్డి అకాల మరణం సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం సుమన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా సుమన్ రెడ్డి గుర్తింపు పొందారని కొనియాడారు. కార్మికుల, రైతుల, పేద ప్రజల, హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చౌటుప్పల సిపిఎం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై ఉద్యమాల నిర్మాణానికి సుమన్ రెడ్డి విశేష కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ అంతిమయాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి, గోశిక కరుణాకర్, నాయకులు మేక అశోక్ రెడ్డి, యాదిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, అవ్వారి రామేశ్వరి ,బత్తుల శ్రీశైలం, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, గోపగోని లక్ష్మణ్ , ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల రమేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి, వీసం విజయ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, కలకుంట్ల శివ, కామిశెట్టి ప్రభాకర్, పల్సం రాములు, మీసం చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ జన్మదిన వేడుకలు





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ జన్మదిన వేడుకలను రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసిఫ్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ఆసిఫ్ అలీ సేవలను కొనియాడారు. గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వెన్నంటి ఉంటూ వారి రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే సుమారు 20 సంవత్సరాల క్రితం స్థాపించబడిన రేవంత్ మిత్రమండలి సంస్థకు అధ్యక్షుడిగా కొనసాగుతూ, ఆ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువయ్యారని గుర్తు చేశారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి పలు రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టి, యువతకు, సామాజిక సంస్థలకు, ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ ని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆసిఫ్ అలీ మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై చూపిస్తున్న ప్రేమ, ఆదరణ, విశ్వాసం మరింత బాధ్యతను పెంచిందని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో మరింత చురుకుగా పాల్గొంటానని అన్నారు. జన్మదిన వేడుకల అనంతరం సామాజిక బాధ్యతలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. అలాగే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజ సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, సరికొండ సర్పంచ్ అద్దాల మహేందర్, చీపునుంతల సర్పంచ్ గుజ్జల లక్ష్మమ్మ, దాసర్లపల్లి సర్పంచ్ బాలరాజు, ముచ్చర్ల సర్పంచ్ మహేందర్, ఏక్వాయిపల్లి సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ఇర్విన్ ఉప సర్పంచ్ దళపతి గౌడ్, వార్డు సభ్యులు ఎర్రోళ్ల రాఘవేందర్, ముత్తి కృష్ణ, భాను కిరణ్, విజయ్ కుమార్, రవి నాయక్ మరియు నాయకులు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నియోజవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల అధ్యక్షులు బోస్ రవి, నాయకులు గురగల్లా లక్ష్మయ్య, కేశవులు, లకుపత్తి నాయక్, జాంగిర్ అలీ, అజ్గర్ అలీ, ఆనంద్, యాదయ్య, సత్యం, మహేందర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, మహేష్, రాజు, నరేష్, శేఖర్, మల్లేష్, మూడ రవి, రాములు, భాస్కర్, వినోద్, రమేష్, బాలకృష్ణ, లక్ష్మణ్, శ్రీను, హరి, పవన్, లింగం, శివ, కుమార్, సూర్య మరియు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 28 నుంచి 'పల్స్ పోలియో'

## జిల్లాలో 72 వేల మంది పిల్లలకు చుక్కల మందు లక్ష్యం

### 490 కేంద్రాల ఏర్పాటు.. అధికారులతో అదనపు డీఎంఅండ్‌హెచ్‌ఓ సమీక్ష



**మంచిర్యాల, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుపట్టణ ఆరోగ్య కేంద్రాలు,బస్తీ దవాఖానాల పర్యవేక్షకులతో పల్స్ పోలియో, స్టాప్ డయేరియా కార్యక్రమాలపై సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్ల లోపు వయసున్న సుమారు 72,000 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 490 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లతో పాటు వలస కూలీలు ఉండే ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పీహెచ్‌సీల వారీగా మైక్రో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, ఐదేళ్ల లోపు పిల్లల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. వ్యాక్సిన్ క్యారియర్లు, ఐస్ ప్యాకులను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వివరాలు సేకరించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న 'స్టాప్ డయేరియా' ఈ కార్యక్రమంపై కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్, జింక్ మాత్రలను అందుబాటులో ఉంచాలని, ఐదేళ్ల లోపు పిల్లలున్న ప్రతి ఇంటికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లను చేర్చాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు మిషన్ ఇంద్రధనస్సు, ఇతర ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్, జిల్లా పల్స్ పోలియో సమన్వయ కమిటీ సభ్యులు కాకిరాల వెంకటేశ్వర్లు, రాందేవ్, పుట్ట సత్తయ్య, ఎండీ రషీద్, అల్లాడి శ్రీనివాస్, డీపీఓ ప్రశాంతి, డీపీహెచ్ఎన్ ఆర్.ఎస్.పద్మ, వ్యాక్సిన్ మేనేజర్ అఖిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్ఓలు మరియు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



## జర్నలిస్టులను అభినందించిన ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కమిటీకి ఎన్నికైన చిట్యాల జర్నలిస్టులు ఏళ్ల బయ్యన్న , పెద్ది నరేందర్ లను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం రోజున అభినందించారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో ఏళ్ల బయన్న జిల్లా ఉపాధ్యక్షుడిగా పెద్ది నరేందర్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వీరిరువురిని ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ సమాజానికి సేవలు అందిస్తున్న వీరు భవిష్యత్తులో మరింత సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్, మండల అధ్యక్ష కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్ కోశాధికారి చెరుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదో రోజుకు చేరిన భవన కార్మికుల సమ్మె

### ఆర్డీఓ,ఎమ్మార్వోలకు వినతిపత్రం అందజేత

**చౌటుప్పల్, జూన్ 12, క్రైమ్ మిర్రర్ :** భవన నిర్మాణ కార్మిక సంఘం నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరింది. భవన కార్మికుల సమ్మెకు మద్దతుగా ఐఎన్టియుసి నాయకులు,ఐఎన్టియుసి అనుబంధ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. కార్మికుల కొరకు పోరాడిన హక్కులను ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు తమ డిమాండ్లని లిఖితపూర్వకంగా చౌటుప్పల్ ఎమ్మార్వో, ఆర్డీవో లకు వినతి పత్రాన్ని అందజేశారు. భవన కార్మికుల సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వానికి ప్రభుత్వానికి తెలియజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గుండా బోని రాములు, బొల్లమోని నరసింహ, చుక్క యాదయ్య, ఎర్రం శ్రీనివాస్, నెల్లికంటి నరసింహ,ఒగ్గు యాదయ్య, కడప నరసింహ, కడుపు లింగస్వామి,పగిళ్ల రాజు, బక్క కిషన్,పిట్టల దుర్గయ్య, గజ్జల రాజు, నెగరికంటి సుక్కయ్య, బిక్షపతి రమణ, వోని వెంకటేశం, వీర రమేష్,నందగిరి వెంకటయ్య, ఎర్రా లింగస్వామి, దొనకొండ పాపయ్య, సుభాష్, అన్న మల్లయ్య,సుభాన్,దొడ్డి వెంకటేశం, వీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## గుడిబండ గ్రామపంచాయతీలో జాతీయ నాయకుల చిత్రపటాల ఆవిష్కరణ

**గుడిబండ, జూన్ 12: క్రైమ్ మిర్రర్ :** కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మహనీయుల జ్ఞాపకార్థం వారి చిత్రపటాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య పాల్గొని చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణం, అభివృద్ధి మరియు ప్రజాసేవలో విశేష కృషి చేసిన మహానుభావుల జీవితాలు యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్‌తో పాటు ఇతర సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

### బీఎల్ఏ ల అవగాహన, శిక్షణ సదస్సులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ అవగాహన, శిక్షణ సదస్సుకు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ బిఎల్ఎ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ ఎం.ఎ ఫహీమ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ శిక్షణ సదస్సులో స్థానిక ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# నా తండ్రి నుండి సంక్రమించిన వారసత్వం వాటాను కాపాడండి: రామలక్ష్మణ చార్యులు



**కోదాడ, జూన్ 12 (క్రైమ్ మిర్రర్):** కోదాడ : నా తండ్రి ముదుంబ వెంకట నరసింహాచార్యులు నుండి సంక్రమించిన శ్రీ దావుల బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకత్వ వాటాను కాపాడాలని,దేవాలయ శాఖ కమిషనర్ సహాయ కమిషనర్ ను ప్రస్తుత అర్చకులు రామ లక్ష్మణ చార్యులు కోరారు. ఈ దేవాలయ అర్చకత్వం నా తండ్రి 2004 వరకు నిర్వర్తించుకుంటూ 2004లో మరణించారు. ఈ మరణ అనంతరం దేవాలయ అర్చకత్వాన్ని చిన్నవాడనైనా నేను నిరుద్యోగి కావడంతో బాధ్యతలు నాకు అప్పగించినారు. ఈ దేవాలయం క్రింద సుమారు 8 ఎకరాల భూమిని కౌలుకి ఇచ్చుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడం జరిగింది. నాన్నకు ముగ్గురు కొడుకులు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో అర్చకత్వ బాధ్యతలు నాకు అప్పగించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు దేవాలయ అర్చకత్వాన్ని నిర్వర్తించుకుంటూ నా బాధ్యతలను నెరవేరుస్తూ దేవునికి సేవ చేసుకుంటున్నాను. 2022 దేవాలయం కింద ఉన్న భూములకు కౌలు కొంత పెరగటంతో,నా రెండో అన్నయ్య వరదస్వామి వరదాచార్యులు,ఈ దేవాలయ భూముపై కన్ను వేసి నేను చేసుకుంటున్న భూమిని లాక్కునేందుకు ఇబ్బందులకు గురిచేస్తూ, 2025 లో నేను చేసుకుంటున్న భూమిలో రెండున్నర ఎకరాల భూమిని లాక్కొని,కౌలుకి ఇచ్చుకుంటూ అనుభవిస్తున్నాడు.దీనిపై ప్రశ్నించగా నాపై చేయి చేసుకొని అనేక ఇబ్బందులు గురిచేస్తుండగా,స్థానిక అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే హైదరాబాద్ దేవాలయ శాఖ కమిషనర్ నల్లగొండ దేవాలయ సహాయ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికీ భూమిని తానే కౌలుకిస్తూ నాకు అన్యాయం చేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈవో స్పందించి తగు న్యాయం చేయాలని కోరుచున్నాను..

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి






## సీనియర్ కోర్టు సివిల్ జడ్జి ఏం.రాజు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి కోర్టు సీనియర్ న్యాయమూర్తి ముదిగొండ రాజు అన్నారు. శుక్రవారం కల్వకుర్తి కోర్టు ఆవరణలో శ్రీ నేత్రాలయ ఐ హాస్పిటల్, కొత్తపేట ఆరెంజ్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తి కోర్టు అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను కల్వకుర్తి కోర్టు సీనియర్ న్యాయమూర్తి ముదిగొండ రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిలో నిబిడీకృతమైన రుగ్మతలను గుర్తించడానికి ఈ ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలతో పాటు బిపి, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి, పలు రుగ్మతలు ఉన్న వారికి మందులను ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్ లు మాట్లాడుతూ.. శ్రీ నేత్రాలయ కంటి ఆస్పత్రి, ఆరెంజ్ ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పలు రుగ్మతలను గుర్తించి వారికి మందులను అందజేయడం అభినందనీయమన్నారు. అవసరమున్న వారికి మందులను, కంటి అద్దాలను అందజేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్ గౌడ్, భాస్కర్ రెడ్డి, కే.వెంకటరమణ, నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, ఉపాధ్యక్షుడు నాగరాజు, ట్రెజరర్ బి. ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ ఆంజనేయులు, ప్రెస్ సెక్రటరీ రాంగోపాల్, మల్లెపల్లి జగన్, ఎముక జంగయ్య, పి. శివకుమార్ , శ్రీను, బి. మల్లేష్ యాదవ్ , శ్రీకాంత్ , సీనియర్ కోర్టు సూపరిండెంట్ పార్వతమ్మ, జూనియర్ కోర్టు సూపరిండెంట్ సత్యం, కోర్టు పోలీసులు ,కోర్టు ఉద్యోగులు, ఆస్పత్రి సిబ్బంది రాము, దివ్య దీపికా పల్లవి రాకేష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మూడుసార్లు వినతి..పరిష్కారం శూన్యం..!!

## మారిన అధికారులు..మారని రైతుల సమస్య

## మూడు సార్లు మొరపెట్టుకున్నా కదలని రెవెన్యూ యంత్రాంగం

## కొత్త ఎంఆర్వో అయినా స్పందించాలని ఆశగా ఎదురుచూస్తున్న రైతులు




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ శివారులో ఉన్న వ్యవసాయ భూములకు రాకపోకల కోసం శాశ్వత తోవ ఏర్పాటు చేయాలని రైతులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఆర్వోను కోరారు. ఈ మేరకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మీపూర్ శివారులోని అనేక వ్యవసాయ భూములకు సరైన రహదారి లేకపోవడంతో పంటల సాగులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ పనులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యంత్రాలను భూముల వద్దకు తరలించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. అలాగే పంట కోత అనంతరం దిగుబడిని మార్కెట్‌కు తీసుకెళ్లడంలో కూడా సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని, భూములకు వెళ్లే మార్గాలు బురదమయంగా మారడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయమే తమ ప్రధాన జీవనాధారం కావడంతో భూములకు శాశ్వత తోవ ఏర్పాటు చేయడం అత్యవసరమని కోరారు. ఇప్పటికే మూడు సార్లు ఎంఆర్వో కార్యాలయానికి వినతిపత్రాలు అందజేసినప్పటికీ అధికారులు స్పందించలేదని రైతులు ఆరోపించారు. నూతనంగా వచ్చిన ఎంఆర్వో అయినా తమ సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకుని లక్ష్మీపూర్ శివారులోని వ్యవసాయ భూములకు రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు ముల్కలా రమేష్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి, మరియూ తదితరులు పాల్గొన్నారు.

# టి జి పి ఎస్ సి గరిష్ట వయోపరిమితిని 46 సంవత్సరాలకు పెంచాలి

## చైర్మన్ బుర్ర వెంకటేశం కు వినతి పత్రం అందించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్

**ఎల్బీనగర్ జూన్ 12 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తెలంగాణ నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి టి జి పి ఎస్ సి చైర్మన్ బుర్రా వెంకటేశం కు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న జి ఓ నంబర్. 42 ప్రకారం 46 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉండేదని, అనంతరం జారీ చేసిన జి ఓ నంబర్.86 ద్వారా 44 సంవత్సరాలకు పరిమితం చేయడం వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు అవకాశాలను కోల్పోతున్నారని వారు తెలిపారు.రాష్ట్రంలో అనేక శాఖల్లో చాలా సంవత్సరాల తర్వాత నియామక నోటిఫికేషన్లు విడుదల అవుతున్నాయని,ముఖ్యంగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిగ్రీ కళాశాల లెక్చరర్ వంటి పోస్టులకు సుదీర్ఘ విరామం తర్వాత నోటిఫికేషన్లు వెలువడుతున్నాయని పేర్కొన్నారు.క్రమబద్ధమైన వార్షిక నియామక క్యాలెండర్ లేకపోవడం వల్ల పి జి, పి హెచ్.డి వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన అనేక మంది అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యుత్తమ విద్యార్హతలు,విషయ పరిజ్ఞానం మరియు అనుభవం ఉన్నప్పటికీ ప్రస్తుతం అనేక మంది అభ్యర్థులు తక్కువ వేతనాలతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారని వారికి కూడా ప్రభుత్వ సేవలో చేరే అవకాశం కల్పించేందుకు గరిష్ట వయోపరిమితిని 46 సంవత్సరాలకు పెంచడం అవసరమని కోరారు.అదేవిధంగా దరఖాస్తు రుసుమును ప్రస్తుతం ఉన్న రూ.1000 నుండి రూ.100కు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ యువతపై భారం తగ్గించి, ఎక్కువ మంది అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు



చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు.ప్రభుత్వం మరియు టి జి పి ఎస్ సి అధికారులు ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే నిర్ణయాలు తీసుకోవాలని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖరరెడ్డి,ఇంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నందగిరి వెంకటేశం



**చౌటుప్పల్, జూన్ 12,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా నందగిరి వెంకటేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావంతో మంచి గుర్తింపు పొందిన ఆయన ,ట్రాఫిక్ నియంత్రణ తో పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేశం చౌటుప్పల్ మండలం, రెడ్డి బావి గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

## కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్

**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** దివ్యాంగులకు న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ చైతన్య బస్తీలో నివాసం ఉంటున్న మోతె ఎల్లమ్మ పక్షవాతం వచ్చి నడవలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ వారు ఆమెకు వీల్ చైర్ ను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిఖిల్ కుమార్ మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ప్రతినిధులు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వారు చేపట్టే కార్యక్రమాలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు వెంకట్ స్వామి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, అనంత్ గౌడ్, రాంచందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





## తహసిల్దార్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ నీ వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఇతర నాయకులతో కలిసి శాలువతో సత్కరించి పూల ఒకే అందించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలు శ్రీధర్ రెడ్డి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి తో పాటు కాలనీలోని సీనియర్ నాయకులు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎల్ల సంపత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయడం వలన అభివృద్ధిలో ఆటంకం



నరసింహ యాదవ్, అన్ని విభాగాల అధికారులతో కలిసి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా బోయిన్పల్లి డివిజన్ లోని కాలనీ అసోసియేషన్ వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కరించే విధంగా అక్కడికక్కడే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ ఉన్న ప్రాంతాలను మల్కాజ్గిరి జోన్లో కలపడం వల్ల అధికారులకు సమన్వయ లోపం జరిగి పనుల్లో ఇబ్బంది జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వివరించారు. కోయబస్తీలో వాటర్ బోరు పనిచేయక ఇబ్బంది పడుతున్నామని, అలాగే విటల్ ఎన్క్లేవ్ లో డ్రైనేజ్ సమస్య, అస్మత్పేట స్మశాన వాటిక అభివృద్ధి, అనేక ప్రాంతాల్లో వీధిలైట్లు, వాటర్ పైపైన్లు ఇబ్బంది, నీటి ప్రెజర్ రాక ఇబ్బందులు ఇలా అనేక సమస్యలను అసోసియేషన్ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే వారు అందించిన సమస్యలను తీర్చాలని లేని ఎడల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి అయినా వెనుకాడను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, నాయకులు బలవంత రెడ్డి, మక్కల నర్సింగరావు, హరినాథ్, జంగయ్య, యాదగిరి, నరేంద్ర గౌడ్, లలిత గౌడ్, కర్రె లావణ్య, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ అసోసియేషన్ తాపీ మేస్త్రీలను అవమానపరిచే విధంగా వాక్యాలు చేయడం సరికాదు

**తాపీ మేస్త్రిని హఠావ్... సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి**

**తాపీ మేస్త్రీలకు సెంట్రింగ్ మేస్త్రీలు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్లే ప్రసక్తే లేదు**

**ర్యాలీ, నిరసన తెలిపిన భవన నిర్మాణ కార్మికులు**







**కూకట్ పల్లి, జూన్ 12 (క్రైమ్ మిర్రర్):** మే 16న సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పనులు బందు పెట్టి తాపీ మేస్త్రిని హఠావ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భవన నిర్మాణ పనులను బంద్ చేసి వాళ్లు క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్ళమని భవన నిర్మాణ కార్మికులు తేల్చి చెప్పేశారు. శుక్రవారం మేస్త్రి సంఘాల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కమల ఐలయ్య ఆదేశాల మేరకు అస్బెస్ట్ అస్ కాలనీ సంఘం అధ్యక్షుడు పి బాలాజీ, అల్విన్ కాలనీ సంఘం అధ్యక్షుడు అంకమ్మరాజు, జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి లతోపాటు భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో గుబురు గుట్ట నుండి జగద్గిరిగుట్ట బస్టాండ్ వరకి కాలినడకన ర్యాలీని నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు వాళ్ల రేట్లు పెంచడం గురించి ఆలోచించకుండా తాపీ మేస్త్రీలను తోటి కార్మికులు అని ఆలోచించకుండా అవహేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తాపీ మేస్త్రీలు మా ఆత్మగౌరవం దెబ్బతిన్నదని అందుకే మేము పనులు బంద పెడుతున్నామని తెలిపారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ మమ్మల్ని ఎక్కడైతే అవహేళనగా మాట్లాడారో అక్కడే క్షమాపణ చెప్పకపోతే ఎన్ని రోజులైనా సరే పనుల్లోకి వెళ్లకుండా ఉంటామని వారిని హెచ్చరించారు. కార్మికులారా ఏకం కావాలి అనే ఒక నినాదం మర్చిపోయి కార్మికులను కొందరు శక్తులు విడదీయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అస్బెస్ట్ అస్ కాలనీ భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్వైజర్ బుల్లెట్ రాజు, కార్యదర్శి శ్రీనివాస్, నరసింహ, మునీశ్వర్, రాంబాబు, శివకుమార్, ఇజ్రాయిల్, ఎండి యూసుఫ్, మాధవరావు, గుంటూరు శ్రీనివాస్, శేఖర్, టి కృష్ణ తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రంగారెడ్డి డిసిహెచ్ఎస్ ఇన్చార్జ్ గా జనరల్ డాక్టర్ సుధాకర్ బాధ్యతలు స్వీకరణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డిసిహెచ్ఎస్) ఇన్చార్జ్ గా జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, జనరల్ మేనేజర్ డాక్టర్ సుధాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆసుపత్రి నిర్వహణ, ప్రజారోగ్యం, జనరల్ మెడిసిన్ విభాగంలో విస్తృత అనుభవం ఉన్న డాక్టర్ సుధాకర్ నాయకత్వంలో జిల్లా ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు చేరువ అవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది డాక్టర్ సుధాకర్ కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన 37 మందికి కల్వకుర్తి మండలానికి చెందిన 89 మందికి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్లోబల్ ఐకాన్ 2026 అవార్డు అందుకున్న కర్క నాగరాజు




**బాలానగర్, జూన్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మికమైన గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకున్నారు. గోవా రాజధాని పంజిం కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును, ప్రశంసా పత్రాన్ని గోవా రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి సుభాష్ పాల్ దేశాయ్, శ్రీలంక మిస్ ఎర్త్ వియానా పీటర్స్ చేతుల మీదుగా అందుకున్నారు. సోషల్ సర్వీస్, ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగిరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధిలతో మాట్లాడుతూ తనకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు, ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి అనేలిప్ గ్రూప్ సంస్థ వారు నన్ను అవార్డుకు ఎంపికచేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాధ్యత పెరిగిందన్నారు. ఈ రోజు నాకు చాలా గర్వంగా భావోద్వేగంగా ఉంది. గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు. అవార్డ్ అందుకోవడం నాకు చాలా గౌరవంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది. సామాజిక సేవ, ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం, సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం, సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు, నా కుటుంబ సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం, నమ్మకం నా గొప్ప బలం. నా ప్రయత్నాలను గుర్తించినందుకు గ్లోబల్ ఐకాన్ అవార్డు నిర్వాహకులు అయిన అనేలిప్ గ్రూప్ వారికి కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి, సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి....

**పిల్లల తల్లిదండ్రులపై పెను భారం మోపడం సహించం....**

**టి. నితీష్ ధర్మతేజ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు....**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచుతూ విద్యను వ్యాపారంగా మార్చడం అత్యంత దురదృష్టకరమని ఏఐఎస్ఎఫ్ నాయకుడు టి. నితీష్ ధర్మతేజ తీవ్రంగా ఆక్షేపించారు. ఇప్పటికే పెరిగిన ధరలు, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాలపై ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం మరింత పెరిగిందన్నారు.ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లో వదిలేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని అన్నారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, బస్సు ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు పేరుతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య హక్కు కానీ వ్యాపారం కాదని, విద్యను లాభాల కేంద్రంగా మార్చే యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలని, తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో



విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టి. నితీష్ ధర్మతేజ హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలను పరిసరాలను శుభ్రపరిచి. విద్యార్థులకు మెరుగైన వాతావరణం లో చదువును బోధించాలని ఈ సందర్భంగా కోరుతున్నాం ప్రతి ఒక్క విద్యార్థి బడి బాట పట్టాలని విద్యార్థులను బడికి పంపాలని తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని సన్మానించిన గౌడ గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన గౌడ బాంధవుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధాన సత్రం కొండగట్టు ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ కోల రాజేశం గౌడ్ లు శుక్రవారం బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సత్కరించి గౌడ నిత్యాన్నధాన సత్రం జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మంద వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయంగా ఎదగాలని అన్ని రంగాలలో ముందుండి గౌడ జాతిని అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్ళాలని అన్నారు.

## 80 దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

**రూ.50 వేల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా (జూన్ 12) :** ఇద్దరు దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు.బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు.వారిలో ఇద్దరు దివ్యాంగులు.దివ్యాంగురాలైన సాగరిక,దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు.వారికి ప్రభుత్వ,ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు.కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు.ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు.పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది.కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు.జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు.భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజంను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

**అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా (జూన్ 12):** సిరిసిల్ల బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అభినందించారు.తంగళ్ళపల్లి మండలంలోని బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బుష్ర కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు,బైపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారం ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.30వేలు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేసి అభినందించారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్,సంబంధిత పాఠశాలల ఇంచార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో అసంపూర్తి పనుల నిర్లక్ష్యం

**డివైడర్‌లో ఇరుక్కున్న మూగజీవాలు**

**అన్నపురెడ్డిపల్లి,() జూన్, 12 భద్రాద్రి జిల్లా:** అన్నపురెడ్డిపల్లిలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో, తాజాగా సెంట్రల్ లైటింగ్ కోసం నిర్మించిన డివైడర్ కందకంలో ఒక గేదె ఇరుక్కుపోయి దయనీయ స్థితిలో ఉన్న దృశ్యం స్థానికులను కలచివేస్తోంది. నిర్లక్ష్యానికి నిదర్శనం సెంట్రల్ లైటింగ్ కోసం తవ్విన గుంతను అలాగే వదిలేయడం వల్ల మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. పనులు సకాలంలో పూర్తి చేయకపోవడమే కాకుండా, కనీస భద్రతా చర్యలు కూడా చేపట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.